క్లుప్తంగా

తాగునీరు, టెంట్లు తప్పనిసరి



జంగాలపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రరావు

మాకవరపాలెం: ఉపాధి పనులు జరిగే ప్రదేశాల్లో తాగునీరు, టెంట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఎంపీడీవో జి.చంద్రరావు ఉపాధి సిబ్బందికి ఆదేశాలిచ్చారు. మండలంలోని జంగాలపల్లి, పి.పి.అగ్రహారం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మస్టర్ షీట్లను పరిశీలించి సిబ్బంది, కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పనులకు రాకుండా మస్టర్లు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

పలు గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారం నేడు

కోటవురట్ల : మండలంలోని పలు గ్రామాలలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు కైలాసపట్నం, 5 గంటలకు కోటవురట్ల, అక్కడి నుంచి కె.వెంకటాపురంలో ప్రచారం నిర్వహించి రాత్రి 8 గంటలకు ప్రజలతో బహిరంగ సభలో మాట్లాడనున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు తెలిపారు. పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొనాలని కోరారు.

పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కీలకమే..



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణరాజు

కోటవురట్ల : వైఎస్సార్‌సీపీ విజయంలో ప్రతి ఒక్కరూ కీలకంగా వ్యవహరించాలని ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు కోరారు. తంగేడులోని మాజీ ఎమ్మెల్యే దివంగత కృష్ణమూర్తిరాజు తనయుడు పెద సీతబాబు నివాసంలో విశాఖ డెయిరీ డైరెక్టర్లు, సంఘ సభ్యులతో సోమ వారం సమావేశం నిర్వహించారు. సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సీఎం జగన్ ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని పారదర్శకంగా అందించడమే కాకుండా పల్లెల అభివృద్ధికి కృషి చేశారన్నారు. డెయిరీ సంఘాల పరిధిలోని రైతు కుటుంబాలకు సీఎం జగన్ చేసిన సంక్షేమాన్ని వివరించడంతో పాటు సాధ్యం కాని మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న చంద్రబాబును నమ్మితే కలిగే దుష్పలితాలను చెప్పాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు రెండు ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ రామచంద్రరాజు, విశాఖ డెయిరీ డైరెక్టర్లు రెడ్డి రామకృష్ణ, శీరంరెడ్డి సూర్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల నిర్వహణకు అనుమతులు



కొరుప్రోలు ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు పై ప్రచారం

ఎస్.రాయవరం : కొరుప్రోలు ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల నిర్వహణకు అనుమతులు వచ్చాయని ప్రధానోపాధ్యాయులు సకురు సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో అదనపు జూనియర్ కళాశాలలు మంజూరు భాగంగా ఎస్.రాయవరం మండలానికి కొరుప్రోలు ఉన్నత పాఠశాలలో కళాశాల నిర్వహించేందుకు అనుమతులు వచ్చాయన్నారు. ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభించామన్నారు. మొదటి ఏడాది ఎంపీసీ, బైపీసీ గ్రూపులతో కళాశాల నిర్వాహణ ఉంటుందన్నారు. జూన్ మొదటి నుంచి తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు సోమవారం పాఠశాల ప్రాంగణంలో కళాశాల ఏర్పాటు ఫ్లెక్సీని ఏర్పాటు చేసి కొందరు విద్యార్థులకు అడ్మిషన్లు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కళాశాల అడ్మిషన్లు క్యాంపెయిన్ కూడా నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7331100207, 7997958344

ప్రగతి‘బాట’

డెవలప్‌మెంట్ వాచ్



నాడు నక్కపల్లి మండలం ఉపమాక నుంచి రాజయ్యపేట వెళ్లు రోడ్డు దుస్థితి (పాతచిత్రం)



నేడు కొత్తగా రాజయ్యపేట వరకు నిర్మించిన తారురోడ్డు

నక్కపల్లి : నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు రూ.65 కోట్లతో 110 కి.మీ మేర వివిధ ప్రధాన గ్రామాలకు తారు రోడ్డు నిర్మాణం, మరమ్మతులు చేపట్టింది.ప్రస్తుతం రోడ్లన్నీ అద్దంలా మెరుస్తున్నాయి. ప్రజల రాకపోకలకు ఎంతో సౌలభ్యం ఏర్పడింది.

వీటిలో ప్రధానమైనవి..

1. జాతీయ రహదారి నుంచి ఉపమాక మీదుగా రాజయ్యపేట రహదారి (10 కి.మీ)

- వ్యయం రూ.3.65 కోట్లు
- 5 గ్రామాల వారికి సుమారు 15 వేల మందికి రాకపోకలకు అనుకూలం

2. జాతీయ రహదారి నుంచి పాయకరావుపేట మెయిన్‌రోడ్డు (3 కి.మీ)

- వ్యయం రూ.2.95 కోట్లు
- గ్రామీణ ప్రాంతాల నుంచి పాయకరావుపేట పట్టణానికి వెళ్లే ప్రజలందరికీ సౌలభ్యం

3.నర్సీపట్నం- రేవు పోలవరం రోడ్డు (బొద్దువల్లి -రామచంద్రపురం 20 కి.మీ)

- వ్యయం రూ.8 కోట్లు

4.జల్లూరు- రామచంద్రపాలెం (4కి.మీ)

- వ్యయం రూ.2కోట్లు

5. రామచంద్రపురం - అల్లుమియ్యపాలెం రహదారి (3 కి.మీ)

- వ్యయం రూ.1.60 కోట్లు

6. వేంపాడు నుంచి అమలాపురం మీదుగా బోయపాడు (6 కి.మీ)

- వ్యయం రూ.3 కోట్లు



నాడు పాయకరావుపేట మెయిన్‌రోడ్డు దుస్థితి (పాత చిత్రం)



నేడు అద్దంలా పాయకరావుపేట తారు రోడ్డు



నర్సీపట్నం- రేవు పోలవరం రోడ్డు

పేదల పెన్నిధి జగనే మళ్లీ సీఎం కావాలి



ఎస్.రాయవరంలో ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు ప్రచారానికి భారీ సంఖ్యలో హాజరైన జనం



వి.అగ్రహారంలో జగన్‌బాబు వస్తాడు పింఛను కష్టాలు పోగొడతాడని వృద్ధురాలికి చెబుతున్న జోగులు

ఎస్.రాయవరం : పేదవాడి అభివృద్ధి కోసం పాటుపడే సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు సీఎంగా గెలిపించుకోవాలని పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. ఎస్.రాయవరం, వమ్మవరం, గోకులపాడు, గెడ్డపాలెం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో కంబాల జోగులు ప్రచారానికి గ్రామస్తులు వెల్లువలా తరలివచ్చారు. తామంతా జగన్‌వెంటేనంటూ మహిళలు , పురుషులు పోటీపడుతూ ఎస్.రాయవరం పురవీధులో ఎమ్మెల్యే వెంట ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులేను, పార్లమెంటు అభ్యర్థి బూడి ముత్యాల నాయుడును అత్యధిక మెజారీతో గెలిపించాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్నప్పటికీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపి విస్తృత ప్రచారం నిర్వహించారు. అవ్వాతాతలను కలిసి పింఛను మరో నెలరోజుల్లో ఇంటికే వచ్చేలా ఏర్పాట్లు చేస్తారని, ఎవరూ అధైర్య పడవద్దని చెప్పారు. ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల ఉమాదేవి, ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, సర్పంచ్‌లు గాడి అప్పలనరసింహా, ధూలి శ్రీనుబాబు, కర్రి సత్యనారాయణ, శానాపతి శ్రీరాములు, ఎంపీటీసీలు బాలం సూరిబాబు, బైపా శ్రీనువాసరావు, శానాపతి రాము, పాలపర్తి పాపారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కుర్రా కాశి, లక్కోజు ఆదిమూర్తి, అల్లాడ నాగరాజు, వియ్యపు వరహాలు, శ్రీపతిరాజు, చొప్పా రాజు, కోరా జగదీష్, వైబోయిన సత్తిబాబు, గరగా శ్రీనివాసరావు, రామకృష్ణరాజు, గట్టెం పర్వతాలు, కర్రి పెదబ్బాయి, పోచిన నరేష్, నాగంబోయిన శ్రీనివాసరావు, అద్దేపల్లి బొజ్జన్న పాల్గొన్నారు.

జోరందుకున్న ఎన్నికల ప్రచారం



వెదుళ్లపాలెంలో ప్రచారం చేస్తున్న దృశ్యం



కాగితలో ప్రచారం చేస్తున్న దృశ్యం



కొడవటిపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నక్కపల్లి : మండలంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులకు మద్దతుగా వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. నక్కపల్లి, వెదుళ్లపాలెం, బంగారయ్యపేట, రాజయ్యపేట, సీహెచ్ ఎల్‌పురం, చినతీనార్ల, పెదతీనార్ల, కాగిత,దొండవాక, వేంపాడు, సీతంపాలెం, ఉద్దండపురం, రమణయ్యపేట, రేబాక తదితర గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ ప్రచారానికి మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ ప్రచారంలో నాయకులు వెదుళ్ల రమణ, పోతంశెట్టి రాజేష్, బాబ్జి, దేవవరపు శివ, కర్రి రాజబాబు, వియ్యపు శ్రీను, కర్రి శ్రీను, గొర్ల గోవిందు, బచ్చలరాజు, పొడగట్ల వెంకటేష్, వీసం నానాజీ, వీసం రాజు, బంగార్రాజు, ఎల్లేటి సత్తిబాబు, తుమ్మాకల్పన, సాదిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనితకు మద్దతుగా నాయకులు కార్యకర్తలు దేవవరం, ఉద్దండపురం నక్కపల్లి, రాజయ్యపేట తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అలాగే బీజేపీ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా సర్వాపురం, చందనాడ, నక్కపల్లి గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు.

కోటవురట్ల : ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నా, పల్లెలు అభివృద్ధి చెందాలన్నా మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని సర్పంచ్ కోసూరు అప్పారావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. కొడవటిపూడిలో సర్పంచ్ కోసూరు అప్పారావు, మాజీ సర్పంచ్ బాలేపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు ఈశ్వరరావు, దొరబాబు, నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. అవ్వాతాతలకు ఇంటి వద్దకే పింఛను అందాలన్నా, పిల్లలకు మంచి చదువులు కావాలన్నా, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నా, చిరు వ్యాపారాలు అప్పులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలన్నా జగనే సీఎం కావాలన్నారు. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పేదల జీవితాలు దుర్భరం అవుతాయని, విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

సీఎం జగన్‌తోనే కలకాలం సంక్షేమం



నామవరంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు



మంగవరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పాయకరావుపేట : ఈనెల 13 న జరుగబోయే ఎన్నికల్లో ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టణంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. పెంటకోటలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, రాజవరంలో పార్టీ బీసీ సెల్ కార్యదర్శి యజ్జల సత్యనారాయణ, వెంకటనగరం గ్రామంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పాల్మన్‌పేట గ్రామంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోడ కోటేశ్వరరావు, పాల్తేరు గ్రామంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దేవవరపు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ ఇసరపు సత్యనారాయణ, సత్యవరం గ్రామంలో సర్పంచ్ సకిలేటి రాము, గ్రామ శాఖ అధ్యక్షుడు గూటూరు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు యగదాసు శేఖర్, తమ్మిర్సి సత్యనారాయణ, నామవరంలో ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, రామాలయం చైర్మన్ లోవరాజు, మంగవరం గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, సర్పంచ్ వంగలపూడి సరస్వతీ రామారావు ప్రచారం సాగించారు. పీఎల్ పురం గ్రామంలో సర్పంచ్ పడాల దివాణం, మాసాహేబుపేటలో గెడ్డమూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కొంతం నరేష్, అరట్లకోటలో తూము రాజాబాబు, రమణ, కుమారపురంలో నీలాపు బాలకృష్ణరెడ్డి, చిరంజీవిరెడ్డి, మహేష్ రెడ్డి, పెదరాంభద్రపురం గ్రామ సర్పంచ్ గంపల సత్యనారాయణ, ఎంపీటీసీ గారా చక్రవర్తి, మాజీ సర్పంచ్ త్రిపర్ణ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ త్రిపర్ణ శ్రీను ముమ్మరంగా ప్రచారం సాగించారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఓటుహక్కు వినియోగించుకునేందుకు క్యూలో నిల్చున్న ఉద్యోగులు



ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఉద్యోగి



జాబితాలో నంబరు సరి చూసుకుంటున్న ఓటర్లు

నక్కపల్లి : పలువురు ఉద్యోగులు సోమవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో మొత్తం 1414 మంది పోస్టల్ బ్యాలెట్ కలిగిన ఓటర్లు ఉన్నారు. వీరంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ప్రత్యేకంగా ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట, కోటవురట్ల మండలాల నుంచి వచ్చిన ఉద్యోగులంతా కౌంటర్ల వద్ద క్యూలో నిలుచుకుని పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్నారు. ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులంతా ఓటుహక్కును విని యోగించుకున్నారు. ఈ ప్రక్రియ మంగళ, బుధవారాల్లో కూడా కొనసాగుతుందని ఆర్వో గీతాంజలి తెలిపారు.

నర్సీపట్నం : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటింగ్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సేవలకు సంబంధించిన ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద బారులు తీరారు. నియోజకవర్గంలో నర్సీపట్నం మున్సిపాలిటీ, నర్సీపట్నం, నాతవరం, మాకవరపాలెం, గొలుగొండ మండలాల్లో 2,329 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉన్నారు. తొలి రోజు వీరిలో 958 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్.వి.జయరాం తెలిపారు.

సీఎం జగన్ పాలనలోనే గిరిజనులకు మేలు



ఎ.పి.పురంలో ఎమ్మెల్యే నుదుట తిలకం పెట్టి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



సరుగుడులో గిరిజనులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



మాకవరపాలెంలో ప్రచారం చేస్తున్న కళావతి

నాతవరం : మావోయిస్టు ప్రభావిత గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. ఎమ్మెల్యే సోమవారం ప్రచారం నిర్వహించిన సరుగుడు, సుందరకోట, మాసంపల్లి, దద్దుగుల, రాజవరం, రామన్నపాలెం , అచ్చంపేట ఒకప్పుడు మావోయిస్టులకు అడ్డాగా ఉండేవి. ఆయా గ్రామాల్లో పర్యటించినపుడు ఎమ్మెల్యే గణేష్‌కు గిరిజనుల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. తర్వాత మైదాన ప్రాంతమైన ఎస్.బి.పట్నం, గాంధీనగరం, చెర్లోపాలెం, ములగపూడి, బెన్నవరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులకు అన్ని విధాలుగా మేలు చేసింది సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. ఏళ్ల తరబడి పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు హక్కు పత్రాలు పట్టాలు ఇవ్వడమే కాకుండా వైఎస్సార్ రైతు భరోసా పథకంలో పెట్టుబడి కింద ఆర్థిక సాయం అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. నవరత్నాల పేరిట రాజకీయాలతో పని లేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. నాతవరంలో ఇంటర్మీడియట్ కాలేజీ మంజూరు చేసి మండలంలో విద్యార్థులకు అందుబాటులో కాలేజీ చదువుకోవడానికి అవకాశం కల్పించారన్నారు. గతంలో ఏళ్ల తరబడి మంత్రిగా చేసిన అయ్యన్న కనీసం కాలేజీ మంజూరు చేయలేదన్నారు. ఎన్నికల పేరుతో వస్తున్న చంద్రబాబు, అయ్యన్నపాత్రుడులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. 13న జరిగే పోలింగ్ రోజున ఎమ్మెల్యేగా నాకు, పార్లమెంటు సభ్యుడిగా బూడి ముత్యాలనాయుడుకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు ఎల్.జోగినాయుడు, ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ పైల సునీల్, మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, నర్సీపట్నానికి చెందిన చిన్నపిల్లల వైద్యులు పి.లక్ష్మీకాంత్, నాతవరం నూకాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి వెంకటరమణ, పామాయిల్ కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు పైల పోతురాజు, శిరుసుపల్లి నర్సింగరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండి గంగరాజు, అడిగర్ల నాయుడు, నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ముఖ్యనాయకులు కొండపల్లి రాజులు, బత్తుల కృష్ణ, పత్తి శ్రీను, రెడ్డి సత్యనారాయణ, యర్రయమ్మ, కాళ్ల పార్వతి, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీను, పాతాళ అప్పారావు, జోగారావు, శిరీష, వెంకటరమణ, సంతోషి, భద్రాచలం, లోవకృష్ణ, గోవిందరావు, మార్తి నాగమణి మైనం వెంకట బాస్కర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

మాకవరపాలెం : మండల కేంద్రంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ సతీమణి కళావతి సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఫ్యాన్ గుర్తులతో కూడిన పత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి ఉమాశంకర్‌గణేష్‌తో పాటు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ సీనియర్ నేత రుత్తల యర్రాపాత్రుడు, సచివాలయ కన్వీనర్ రమణ, పెట్ల భద్రాచలం, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, మాజీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

